కామెడీ కథ

అప్పటి వరకూ...

ప్లాట్ ఫాం అంతా అసహనంగా కలియతిరుగుతూ...

ఏనాడూ సరై టయిమ్‌కి ట్రైన్‌ని నడపని రైల్వే వాళ్ళని బండబూతులు (మనసులోనే సుమా) తిట్టుకుం టూ...

# భామ-బామ్మ

మధ్య...మధ్య సృష్టికే అంద లు తెచ్చే)...రంగు రంగుల అందమైన సీతాకోక లుకల అందాల్ని కళ్ళతోనే ఆబగా తడిమేస్తూ... లక్షేపం చేస్తున్న నాకు ట్రైనొస్తున్నట్టు ఆడా, మ కాని గొంతుతో ఎనౌన్స్‌మెంట్ వినిపించింది.

ఎలర్టయ్యాను.

అఖిల వస్తోంది అనుకోగా మనసు స్వర్గ ద్వారాలు తెరుచుకున్నట్టు గ తులు వేస్తోంది. శరీరం తీయని స్పందనలతో ద ది పింజలా తేలి పోతోంది.

ఆలోచనలను చెదరగొ డుతూ భయంకరంగా కూసింది రైలు.

తేరుకొని చూసేసరికి కంపార్ట్‌మెంట్ లోంచి దిగుతోంది అఖిల.

ఆమెని చూడగానే నా నోట్లో నీళ్ళూరాయి.

కాస్త వళ్ళుచేసిందేమో పల రిన బంగినపల్లిలా వూరిస్తోంది. భుజం మీది బుజ్జిగాడు నిద్రో తున్నాడు కాబోలు చిన్ని చేతిని ఖిల మెడ చుట్టూ వేశాడు.

ఆ చర్యవల్ల ఎంతో సెక్యూర్ గా ఫీలవుతోంది ఆ చిన్ని ప్రాణి. ఆ వెనుకే దిగుత న్న శాల్తీని చూడగానే...చచ్చాన్రా దేవుడోయ్... మనసు గావు కేక వేసింది. ఆవిడ అఖిల బామ్మ

మరి మాంగారు అలా చెప్పా ంటి? "మీ అత్తయ్యకి బొత్తిగా ఆరోగ్యం బావు డలేదు. అందువల్ల అఖిలని వంటరిగా ట్రైన్ క్కిస్తాను...మీరు స్టేషన్‌కొచ్చి రిసీవ్ చేసుకోగలర ' అని ఎనౌన్స్ చెయ్యని ట్రైన్ హఠాత్తుగా ట్‌ఫాం మీదకి దూసుకొచ్చినట్టు...ఆవిడ్ని సి కంగారు పడ్డాను.

సర్దుకొని...నాలుగడుగులు ుందుకేసి అఖిలని కళ్ళతోనే పలకరించాను. బ లుగా ముసిము సిగా వ్వింది.

"నమస్తే...అమ్మమ్మగారూ! కులాసాగా వున్నా రా?" మనసులో కసిగా తిట్టుకుంటూనే... నవ్వు మొహానికి పులుముకొని పలకరించాను.

త మీది బట్ట సవరించుకుంటూ "ఆ...ఆ... నువ్వు బాగున్నావా నాయనా" అంది.

"ఆ...ఇంకేమి బాగు...నా పిండాకూడు బాగు" ఇల్లు చేరుకున్నాం.

దాపు ఏడ్నెల్ల తర్వాత కలయికేమో...మనసంతా అదోలా వుంది. ఆ సాయంత్రమే బజారుకెళ్ళి ల్లెపూలు తెచ్చాను.

మ ధ్య మధ్యలో బుజ్జిగాడి ఏడ్పు, బామ్మ జోల టలతో భోజనాలు ముగించాము.

అ ల కోసం ఆత్రంగా ఎదురుచూస్తూ-మా రూమ్ లో పడుకొన్నాను.

> "ఏం చేశారు మ్మా?" అఖిల గొంతులో గాబరా తొంగి చూస్తోంది. "ఆమా కొస్తే నీ వరసా నాకు నచ్చలేదే! అతగాడి ఆగడాలకి నువ్వు తాళం స్తావు. ఇద్దరూ తో డు దొంగల్లా నా కళ్ళు కప్పాలని చూస్తున్నారు. న వ్వా పచ్చి బాలింత వి"

పం నిముషాలైంది.

పా వుగంట జరిగింది.

అ టంతో అర్థగంట గడిచింది.

ఊ హు..అఖిల జాడ లేదు.

ఎం తకీ తెమిలి రాదేవిటి చెప్మా! కిచెన్ ఎంత సేపు ర్దుతుంది? చిరాకేసింది.

"...ఛ ఈ ఆడాళ్ళకి బొత్తిగా సరసం తెలీదు! పనయి పోగానే చెంగున బెడ్‌రూమ్‌లోకి దూకి, టక్కు అక్కున చేర్చుకుందామన్న ఇంగితమూ తెలీదు ఏం చేస్తాం..అవసరం నాది. అంతమాత్రాన ళ్ళకి ఆ యావ వుండదని కాదుగాని పెద్ద పోజ్" మెల్లగా మంచం దిగి హాల్లోకొచ్చి షాకయ్యా .

అఖిల హాయిగా నిద్రపోతోంది.

బెడ్‌లైట్ వెలుగులోనే బుజ్జిగాడు పాలుతాగుతున్నట్టు బుల్లి పెదాలని చప్పరించటం స్పష్టంగా కన్పిస్తోంది.

అఖిలని చూస్తోంటే వొళ్ళంతా జివ్వుమంటోంది.

ఎలాగైనా ఆమెని లేపాలని పిల్లిలా అడుగులు వేసుకొంటూ మంచం సమీపానికి వచ్చాను. కొన్ని క్షణాలు తనివి తీరా చూశాను. ఎందుకో పక్క మంచం మీదకి చూపులు విసిరిన నేను నెత్తిన బాంబు పడ్డట్టు భయమూ, వులికిపాటూ కలిగాయి.

ఇంకా నిద్ర పట్టని బామ్మ పత్తి కాయల్లా కళ్ళు విప్పార్చుకొని చూస్తోంది. ఈ ముసలి పీనుగ ఇంకా నిద్రపోలేదు కాబోలు నిట్టూర్చాను.

"ఏవిటి నాయనా! ఇలా వచ్చావు?" అంది.

"ఆ..ఆ..అబ్బే..ఏం లేదు..వూరికే " తత్తరపడ్డాను.

"మంచినీళ్ళ కోసమా?"

"ఆ..అవును..నిజ్జంగా మంచినీళ్ళకోసమే వచ్చాను. ఇంతలో అఖిల..అందాలు.. అందాలూ.."

"అందాలా..అందాలేవిటి నాయనా?"

ముసలి పీనుక్కి వినికిడి శక్తి అమోఘం. "బుజ్జిగాడికి నా అందం వచ్చిందా? అఖిల అందమా అని చూస్తున్నాను" గొణుక్కుంటూనే కిచెన్ వేపు వెళ్ళాను.

మరుసటి రోజు నిద్రలేచి పెరటివేపు వెళ్తున్న నాకు కిచెన్‌లో అటువేపు తిరిగి కాఫీ కలుపుతూ ఒంటరిగా కన్పించింది. తలతిప్పి అటు చూశాను. పెరట్లో బామ్మ బావి దగ్గర స్నానం చేస్తోంది. ఇదే మంచి ఛాన్స్..మెల్లగా వెనుక చేరాను.

ఆమె వంటి నుండి వస్తోన్న ఒకలాంటి పరిమళం నన్ను వివశుడ్ని చేస్తోంది. తమకంగా నడుము చుట్టేశాను.

"అబ్బా...ఉదయాన్నే ఇవేం పనులు" ముద్దుగా విసుక్కుంది.

మెడమీద పెదాలతో వత్తి గిరుక్కున నా వేపు తిప్పుకున్నాను. పడుచు గుండెలు గుసగుసలాడుకుంటూ ప్రేమ సందేశాలు పంపుతున్నాయి.

"అబ్బ వదలండి బామ్మ చూస్తే బావుండదు" అంటూనే అఖిల చేతులు నన్నల్లుకుంటున్నాయి. మంచులో తడిసిన నందివర్ధనంలా ప్రశాంతంగా, స్వచ్ఛంగా వుంది అఖిల వదనం.

గులాబీరేకుల్లా తడితో మెరుస్తున్న అధరాలు, ఇంకాస్త ముందుకి వంగబోయాను.


"అమ్మాయ్..అఖిలా! బుజ్జిగాడు ఏడుస్తు

న్నాడే ఏం చేస్తున్నావ్?'' సైరన్‌లా కూత పెట్టింది.

ఉలిక్కిపడింది అఖిల.

నన్ను కాస్త దూరంగా ట్టి- 'అంతా మీవల్లే' అన్నట్టు చిర కోపంగా చూసింది నావేపు.

ఛఛ మూడంతా పాడు చేసింది. బామ్మ మీద పట్టరాని ఆగ్రహమొచ్చింది.



నా చేతిలో రైఫిలుంటే..మ ాళ్ళు కాశ్మీర్ మిలి
టెంట్లని కసిగా కాల్చి పారేసి ట్టు ఒకే ఒక్క షాట్‌కి
ఆమె ప్రాణాలు హుష్‌కాకి ఎ య్యుండేవి.

అప్పుడు బారసాల నాడ ° అంతే.

అదును చూసుకొని ఖిలని తమకంగా
గుండెకి హత్తుకొంటే ఎక్క న్నుంచి వూడిపడిందో
వురుములేని పిడుగులా...

''అందరూ హాల్లో వుం ఇక్కడ నువ్వేం చేస్తు
న్నావునాయనా'' మా ఇ ర్నీ అనుమానంగా
చూస్తూ తన భారీ శరీరాన్ని ఇద్దరి మధ్య అడ్డుగో
డలా నిలబెడుతూ అంది.

పీక పిసికి చంపేయాల ంత కోపం వచ్చింది.

బోడిపెత్తనం అంటే ఇదే కాబోలు అన్పించింది.

హు...నా దగ్గర రైఫిలూ లేదు.. బామ్మని కాల్చి చంపటం జరిగే పని కాదు అనుకొని ఉక్రోషంగా

క్కడున్న కాఫీ కప్పు అందుకుని నోటికందిం ను.

అంతే!

బాగా వేడిగా వుందేమో నాలుక చుర్రుమంది.

అఖిల చాలా మామూలుగా టిఫిన్ ఏర్పాటు చే ్తోంది. బుజ్జిగాడ్ని భుజాన వేసుకొని కిచెన్‌లోకి వ ్తానే నావేపు అనుమానంగా గజదొంగని చూసి న ట్టు చూసింది.

మౌనంగా కాఫీ సిప్ చేయసాగాను. ్మహంలో ఎలాంటి ఎక్స్‌ప్రెషన్స్ కనబడకుండా చాలా జాగ్రత్తపడ్డాను.


కె. విజయలక్ష్మి


''పిల్లాడు ఇల్లెగిరిపోయేలా ఏడుస్తుంటే వినబ డలేదుటే'' ఆమెకి ఏ దొంగా దొరకపోవటం వల్ల చాలా శాంతంగా అడిగింది.

''వస్తున్నా బామ్మా..కాఫీ ఇచ్చి వద్దామని'' నసిగింది.

''ఊ ..సర్లే..ఇదుగో నీ కొడుకు...మళ్ళీ రెండు బాల్చీల నీళ్ళు గుమ్మరించుకు వస్తాను'' అంటూ పెరట్లోకి వెళ్ళిపోయింది.

అఖిల బుజ్జిగాడిని అడ్డం వేసుకొని అక్కడే చతికిలబడింది. వాడు ఆబగా ఆకలి తీర్చుకుంటు న్నాడు. నా ఆకలి తీర్చుకొనే మార్గాలని అన్వే షిస్తూ ఇవతలకొచ్చేశాను.

ఎలాంటి మార్పు లేకుండా పది రోజులు గడిచిపోయాయి.

ఓ రోజు నా గదిలో కూర్చుని పేపర్ చదువుకుం టున్న నా చెవిన పడ్డాయా మాటలు.

''వాసేవ్..అఖిలా! నీ మొగుడి వరస నాకేం నచ్చలేదు'' అంది బామ్మ.

వులిక్కిపడ్డాను.

ఔరా! ఎంత అభాండం వేసింది నా మీద, నేను బామ్మనెప్పుడూ అలా చూడ్లేదు మరి..అడ్డుగోడ అనుకొనే వాడ్ని అంతే!

''ఏం చేశారు బామ్మా?'' అఖిల గొంతులో గాబరా తొంగి చూస్తోంది.

''ఆమాటకొస్తే నీ వరసా నాకు నచ్చలేదే! అత గాడి ఆగడాలకి నువ్వు తాళం వేస్తావు. ఇద్దరూ తోడు దొంగల్లా నా కళ్ళు కప్పాలని చూస్తున్నారు. నువ్వా పచ్చి బాలింతవి''

''ఐదు నెలలు దాటినా ఇంకేం బాలింత

వొళ్ళు మండింది.

''పిల్లాడికి ఏడాదన్నా దాటకుండా ఏవిటా దూకుడు. ఏదో పెద్దదిక్కై..మంచీ చెడు చూసుకుందామని నీకూడా వచ్చానే తల్లీ. మా కాలంలో ఇలాంటి వెధవ్వేషాలు మేమెరుగము. రెండేళ్ళయినా మొగుడి మొహం చూసే వీళ్ళమే కాదు. మగాళ్ళు కూడా ఆ ఛాయలకి వచ్చే వాళ్ళే కాదు. క్ఞాలం బొత్తిగా మారిపోయింది. మాయదారి కాలం'' ఇంకా ఏదో అంటూనే వుంది.

ఈతరం వాళ్ళు బరితెగించిపోయారంటున్న ఆవిడ ధోరణికి విస్తుపోయాను. ఈ చాదస్తంతోనే ఒక కొడుకుని కన్నాక మొగుడ్ని గిరాగుల్లో కలిసేలా చేసింది. ఆనక అట్నుంచటే ఆయన పైకి వెళ్ళిపోయాడు. ఇప్పుడు పంతంతో నన్ను చంపేలా వుంది. ఈ లెక్కన ఏడాది వెళ్ళే వరకు ఇక్కడే తిష్ట వేస్తుంది కాబోలు హే విధీ- పిచ్చెక్కినట్టయి జుత్తు పీక్కున్నాను.

ఆఫీసు నుండి వస్తోంటే దారిలో తెల్సింది. హుషారుగా విజిల్ వేసుకుంటూ వచ్చాను. మనసు గంతులు వేస్తోంది.

''మన పక్క వీధిలో వున్న శివాలయంలో పురాణ కాలక్షేపం జరుగుతోంది నేను తీసికెళ్ళి దిగబెడతాను కాసేపు విని రండి' ఆప్యాయంగా అన్నాను. అక్కడే వున్న అఖిలకి కొంటెగా కన్నుగీటుతూ.

అర్థమయిన దానిలా బామ్మ చూడకుండా ముసి ముసిగా నవ్వింది.

''నా పాట్లు..తిప్పలు నీకు నవ్వుగా వుంది కదూ! ముసిముసిగా నవ్వే ఆ పెదాల మీద..అంతకంత కక్ష తీర్చుకుంటాను'' కసితోనే బెదిరించాను.

'నిజంగా అదీ చూస్తాను!' ధీమాతోనే సవాల్ చేసింది.

''ఒహటే తలపోటుగా వుంది.. నేపోలేను నాయనా! నువ్వెళ్ళిరా.. పుణ్యంమూకూడా'' అంది.

బాంబు పడ్డట్టు ఎగిరిపడ్డాను ఔరా! బామ్మా ఎంతకి తెగించావే..నా మనసులో దూరి..నా ప్లానంతా పసిగట్టి ట్టు నన్నే వెళ్ళమని సలహా ఇస్తావుటే- ప్లాన్ బెడిసికొట్టినందుకు కసిగా పళ్ళు నూరుకున్నాను.

అఖిల కళ్ళు నన్ను చూసి టీజింగా నవ్వుతున్నాయి.

ఉక్రోషంతో బామ్మని తిట్టుకుంటూ విసురుగా గదిలోకెళ్ళిపోయాను. ఏ మార్పు లేకుండానే మరో నాలుగు రోజులు భారంగా గడిచిపోయాయి.

నాలో నిరాశా నిస్పృహలు రెట్టింపైనాయి. మనసు మాత్రం మార్గాలను అన్వేషిస్తూనే వుంది. బుర్ర హీటెక్కి..మెరుపులాంటి ఆలోచన ఫ్లాష్‌లా వెలిగింది.

అంతే..ఆనందంతో ఒక్కసారి గాల్లోకి ఎగిరి గంతేసాను.

ఆ రోజు సాయంత్రం ఆఫీస్ నుంచి వస్తూనే ''అఖిలా..అఖిలా..బాబుకి పోలియోడ్రాప్స్ వేయించాలి..త్వరగా బయలుదేరు హాస్పిటల్‌కి వెళదాం' అన్నాను హడావిడి చేసేస్తూ.

అదీగాక బామ్మకి మందుల వాతావరణం సరి పడదన్న విషయాన్ని గుర్తు తెచ్చుకొని ''బామ్మా నువ్వు మాతో రాలేవు. చచ్చినట్టు ఇంట్లోనే పడి వుంటావు..ఈలోపు మేము అలా..అలా ఖుషీ చేసుకొని వస్తాము..నువ్వుమాత్రం బాబుకి డ్రాప్స్ వేయించటకు రావటానికి మాత్రమే మేము వెళ్ళామని చచ్చినట్టు నమ్మి తీరాలి..పిచ్చి బామ్మ'' మనసు లోలోపల మహదానందపడిపోతూ పిచ్చిగా డాన్స్ చేస్తోంది.

''నిజమేనే అమ్మడూ! ఆ సంగతే మర్చిపోయాను..త్వరగా తెములు వెళదాం'' అంది అక్కడే వున్న బామ్మ.

ఇదేంటి చెప్మా..వెళదాం అంటోంది...కొంప దీసి బామ్మ కూడా బయలుదేరదు కదా! నా మనసు అనుమానంతో తెగపీకుతోంది.

''మీకు మందుల వాసన సరిపడదుటగా? అఖిల చెప్పింది. మీరు హాయిగా ఇంటి దగ్గరే వుండి రెస్ట్ తీసుకోండి. నేను, అఖిలా వెళ్ళొస్తాం..'' అన్నాను అట్నుంచటు పెళ్ళాం పురిటికి పుట్టింటికి వెళ్ళిన రఘుగాడింటికి వెళ్ళొచ్చన్న నా ప్లాన్ పసిగట్టకుండా జాగ్రత్తపడుతూ..సందేహనివృత్తికోసం అన్నాను.

''ఆ..వాసనదేవుందిలే నాయనా! కాసేపు ముక్కు మూసుకుంటే అదేపోతుంది! పసి వెధవతో ఒక్కత్తీ ఎక్కడవస్తపడుతుందీ'' ప్రేమ వొలకబోస్తూ చావు కబురు చల్లగా చెప్పింది.

''నాకు చిర్రెత్తుకొచ్చింది..హమ్మో..హమ్మో బామ్మ సామాన్యురాలు కాదు మంత్రాల మరిడమ్మ...నా మనసులో దూరి నా ప్లాన్సన్నీ పసిగట్టేసి..ఎదురు మంత్రం వేస్తోంది. వోరి నాయనో ఇహ నా వల్ల కాదు. నరాలన్నీ పుటుక్కున తెగి..ప్రాణం గుటుక్కున పోయేలా వుంది.

పెళ్ళాం ఎదురుగా లేకుండా వుంటే ఎంతకాలమైనా నాబోటి బుద్ధిమంతుడు విరహాన్ని వోపగలడు (నాకు నేనే యోగ్యతా పత్రాన్ని ఇచ్చేసుకుంటున్నానని ఏవీ అనుకోబోకండి..నిజ్జంగా నిజం భార్యని తప్ప మరో ఆడదాని మొహం ఎరుగని బుద్ధిమంతుడ్నే) అప్సరసలాంటి పెళ్ళాం ఇంట్లో చెంగు చెంగున ఎగుర్తోంటే..అందాలు ఆహ్వానిస్తోంటే..చిరునవ్వు మత్తెక్కిస్తుంటే..అల్చిప్పల్లాంటి కళ్ళు వలపు బాణాలు విసురుతోంటే...ఓగాడ్! ఏ మగాడైనా ఎలా తట్టుకుంటాడు? విశ్వామిత్రుడంతటివాడే ఆడదాని అందానికి వివశుడై మేనక కౌగిట్లో వొదిగిపోతే అస్తరాల్ నేనెంతటివాడ్ని.

అఖిల మధురమైన రూపం మదన తాపాన్ని రేపుతూ పిచ్చివాడ్ని చేస్తోంది.

అందుకే..అందుకే..బామ్మ కాళ్ళ మీద పడిపోయి నా కష్టాలన్నీ ఏకరువు పెట్టేసి గట్టెక్కించమని దీనంగా వేడుకుందామని ఓ దృఢమైన నిర్ణయానికి వచ్చాను.

దేవుళ్ళందరికి మొక్కేశాను. తెల్లారింది. దేవుళ్ళందరూ నా మొర ఆలకించినట్టు వచ్చిందా వార్త. అఖిల నాన్న నుండి బామ్మని నుంచున్న పళంగా రమ్మని.

పిచ్చి ఆనందంతో గంతులేయాలనిపించింది. కానీ పెద్దావిడ ముందు అలా కుప్పిగంతులేయడం బావుండదని నా ఆనందాన్ని..సంతోషాన్ని అతికష్టం మీద కంట్రోల్ చేసుకున్నాను. పచ్చజెండా వూపుతున్నట్టు అఖిల ముసి ముసిగా నవ్వుతోంది.

బామ్మ తన పక్క బట్టలు..మరచెంబు..విసనకర్ర పుచ్చుకొని రెడీ అయ్యింది. మనవరాలికి లక్ష జాగ్రత్తలు చెబుతూ రిక్షా ఎక్కింది.

యమహుషార్‌గా బామ్మని రైలెక్కించాను. నాలుగు మూర్ల మల్లెపూలు కొనుక్కొని..రాత్రికి సొంతం చేసుకోబోయే అనుభూతుల్ని ఊహించుకుంటూ..గాలిలో తేలిపోతూ..కలల్లో సోలిపోతూ ఇంట్లో అడుగుపెట్టాను.

అంతే...!

ముని మనవడ్ని చేతుల్లోకి తీసుకొని ఆప్యాయంగా ముద్దులాడుతున్న మా బామ్మని చూడగానే ఇల్లు..వొళ్ళు..కళ్ళు గిర్రున తిరిగి పూలపొట్లంతో సహా నేలమీద దభీమని పడిపోయాను.

★

